కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

-కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి
-ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో చేరిక

ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖ్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,అగష్టు 3ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.సీనియర్ రాజకీయ నేత కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి కారు దిగి హస్తం పార్టీ గూటిలో చేరారు.గురువారం దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ అధినేత మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావు, గురునాథ్‌రెడ్డి తన అనుచరులు మద్దూర్ మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీగా కొనసాగిన లక్ష్మీనారాయణ రెడ్డి,కోస్గీ అన్న కిష్టప్ప,గౌరారం మాజీ సర్పంచ్ సీసీ వెంకటయ్యలతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కాగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే రాజకీయ సీనియర్ నేతగా ఐదు పర్యాయాలు కొడంగల్ ఎమ్మెల్యేగా ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చెర్మేన్‌గా కొనసాగిన గురునాథ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టికి మరింత ఉపురానుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఐదు పర్యాయాలు కొడంగల్ రాజకీయాలను :శాసించిన గురునాథ్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే సీనియర్ నేతగా ప్రజల్లో మంచి పట్టు ంది.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు అభ్యర్ధి పట్నం నరేందర్‌రెడ్డి గెలుపులో కీలకపాత్ర పోషించిన గురునాథ్‌రెడ్డికి అప్పట్లో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి,కార్పోరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి కట్టబెడుతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి పదవి ఇవ్వకపోవడంతో గతకొంత కాలంగా అసంతృప్తికి లోనైయ్యారు.అంతేగాక గత మూడు సంవత్సరాలు క్రితం ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీ చెర్మేన్ పదవిని ఆశించిన ఆయనకు అధిష్టానం మొండిచేయి చూపడంతో ఆయన అనుచర గణం తీవ్ర అసంతృప్తికి లోనైంది.అప్పటినుంచి మౌనంగా ఉన్న ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కొడంగల్ రాజకీయాలు రసవ్తరంగా మారనున్నాయి.ఏదిఏమైనా సార్వాత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గురునాథ్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడడడం ఆ పార్టీకి మైనస్‌గా కాగా కాంగ్రెస్ పార్టీకి మైలేజ్ రానుందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.ఇదిలావుండగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని ఆ పార్టీ నాయకులు బాహటంగానే పేర్కొంటుడడంతో ఇక్కడ రాజకీయాలు వేడక్కనున్నాయి.

మున్సిపల్ సాధారణ సమావేశం

మేడ్చల్, ఆగస్టు 3, ప్రభాతవార్త ః

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం

గుండ్లపోచంపల్లి మున్సిపల్ సాధారణ సమావేశాన్ని గురువారం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 15 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. అదే విదంగా నూతనంగా చేపట్టే వివిద అభివృద్ధి పనులను తీర్మాణాలు చేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళపై దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురిపై కేసు

తాండూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త : మహిళపై దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురి కేసు నమోదు చేసినట్లు బషీరాబాద్ ఎస్ఐ తెలిపారు. బషీరాబాద్ మండలంలోని నావల్గ గ్రామం బోజియ నాయక్ తండాకు చెందిన పవార్ దేవి హై వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. గత నెలలో అదే గ్రామంలోని అంగోత్ శివరామ్ నాయక్ పొలంలో కూలీ పనికి వెళ్లింది. రూ.1500వందల చోప్పున మూడు రోజుల పాటు శివరామ్ నాయక్ వ్యవసాయ పొలంలో దేవి కూలీ పని చేసింది. అనంతరం కూలీ డబ్బులు అడగగా ఇంటికి వచ్చి తీసుకోమని చెప్పడంతో మరుసటి రోజు దేవి కూలీ డబ్బుల కోసం శివరామ్ ఇంటికి వెళ్లింది. అయితే, శివరామ్‌తో పాటు, అయన కుమారుడు అంగోత్ కన్నయ్య, శివరా మ్ భార్య ఆంగోత్ దేవులీ ముగ్గురు కూలీ డబ్బులకు వచ్చిన దేవికి కూలీ డబ్బులు ఇవ్వకుండా దుర్బా షలు ఆడుతూ దాడికి పాల్పడటంతో గాయాలపాలైంది. వెంటనే దేవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో కోర్టు ఆదేశాల మేరకు శివరామ్‌తో పాటు, అ యన కుమారుడు అంగోత్ కన్నయ్య, శివరామ్ భార్య ఆంగోత్ దేవులిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం దుకాణాలకు రిజర్వేషన్లు కేటాయింపులు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మద్యం దుఖాణాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సమక్షంలో రిజర్వేషన్లు లక్కీ డ్రా ద్వారా ప్రకటించిన దృశ్యం,పాల్గొన్న తదితరులు

లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయిస్తున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మద్యం దుఖాణాలకు రిజర్వేషన్లు డ్రా ద్వారా కేటాయింపులు జరిపినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో 2023-2025సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ద్వారా రిజర్వేషన్‌లను ఖరారు చేయటానికి జిల్లా ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజర్వేషన్ల కేటాయింపులకు లక్కీ డ్రా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీ ప్రకారం జిల్లాలో మద్యం దుఖాణాలను ఎస్టీలకు, ఎస్సీలకు, గౌడలకు ప్రభుత్వం జారీ చేసిన విధంగ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు లాటరీ ద్వారా కేటాయించటం జరిగిందని కలెక్టర్ అమోయ్‌కుమార్ వివరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాఅదనపు కలెక్టర్‌లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ హరిప్రియ, ఎక్సైజ్ సూపరిండెంట్లు అరుణ్‌కుమార్, విజయభాస్కర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి కేశురామ్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌ల సమక్షంలో లాటరీని కలెక్టర్ తీశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో గౌడకులస్తులకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన జిల్లాలో మద్యం దుఖాణాలకు కేటాయింపులు జరిపారు. ఈ సందర్భంగ డ్రాలో మేడ్చల్ సూపరిండెంట్ పరిధిలో 114మద్యం దుఖాణాలు ఉండగ, వీటిలో గౌడకులస్తులకు 11దుఖాణాలు, ఎస్సీలకు 5దుఖాణాలు, ఎస్టీలకు ఒక దుఖాణాలు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగ మల్కాజ్‌గిరి సూపరిండెంట్ పరిధిలో 88మద్యం దుఖాణాలకు గౌడ కులస్తులకు 12దుఖాణాలు, ఎస్సీలకు 7దుఖాణాలు, ఎస్టీలకు ఒక దుఖాణాలు రిజర్వేషన్లు కేటాయింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుఖాణాలకు డ్రా తీయటం జరిగిందని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆర్డీఓలు రాజేశ్‌కుమార్, శ్యామ్‌ప్రకాశ్, సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీటికి సంబంధించి ఈ నెల 4న నోటిఫికేషన్ జారీ, ఈ నెల 4వ తేదీ నుంచి ధరఖాస్తుల రసీదు స్వీకరణ ప్రారంభం అయితే పనిదినములలో మాత్రమే తీసుకోవటం జరుగుతుందన్నారు. ధరఖాస్తు రసీదు ముగింపు ఈ నెల 18వ తేదీ చివరి గడువు అని అన్నారు. ధరఖాస్తుల స్వీకరణ అనంతుల రాఘరామ్‌రెడ్డి గార్డెన్, అరుణోదయనగర్, నాగోల్-బండ్లగూడ రోడ్ అని తెలిపారు. ధరఖాస్తుల ఎంపిక లాట్ల డ్రా ఈ నెల 21న నాగోల్-బండ్లగూడలో తీయటం జరుగుతుందన్నారు. ఈ మద్యం దుఖాణం 1డిసెంబరు 2023నుంచి 30నవంబరు 2025వరకు పీరియడ్ ఉంటుందని అన్నారు. అయితే ఈ మద్యం దుఖాణం పొందటానికి ధరఖాస్తు చేసుకోవటానికి 2లక్షల రూపాయలు ఈ నెల 18వ తేదీ వరకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి ధరఖాస్తుకు 2లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తిరిగి ఇవ్వలేని రుసుము అని వివరించారు. రిజర్వేషన్లు దుఖాణాల వారీగ కేటాయింపులు జరిగినట్లు, అయితే మరిన్ని పూర్తి వివరాలకు సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారుల నుంచి పొందవచ్చు.

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ ప్రకారం జిల్లాలో రిటైల్ మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ ప్రకారం జిల్లాలో 2023-2025 సంవత్సరాలకు మద్యం దుకాణాలను ఎస్టీ,ఎస్సి,గౌడ కమ్యూనిటీలకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి రిజర్వేషన్ మేరకు రిటైల్ మద్య దుకాణాలను ఎక్సైజ్,జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి రిజర్వేషన్ మేరకు రిటైల్ మద్యం దుకాణాలను ఎక్సైజ్ ,గిరిజన షెడ్యూల్ కులాల,వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డ్రా ద్వారా మద్యం షాపులను కేటాయించారు.వైన్ షాపులు కేటాయించే మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగింది.మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15శాతం ఎస్సీలకు 10శాతం ,ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు షాపులకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 59 మద్యం దుకాణాలలో ఎస్టీలు,2ఎస్సీలు,9 గౌడ వర్గాలకు 6 చొప్పున 17 దుకాణాలను ప్రభుత్వ,ఎక్సైజ్ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి కేటాయించగా 42 మద్యం షాపులు జనరల్ కేటాగిరి కింద మిగిలినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ,షెడ్యూ ల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి ఉపేందర్‌లతో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్లు

-అధ్వానంగా తండాలు, గ్రామాల రోడ్లు
-భారీ వర్షాలతో బురదమయం
-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

భారీ వర్షాలతో చిత్తడిగా మారిన మోత్కుల బండ తండా రోడ్డు

వర్షాలకు గుంతలు మారిన పోలేపల్లి రోడ్డు.

అధ్వానంగా మారిన దౌల్తాబాద్, బిచ్చాల్ రోడ్డు

కొడంగల్ మండలంలో...

కొడంగల్ రూరల్,ఆగస్టు3,ప్రభాతవార్త ః కొడంగల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు, తండాల రోడ్లు అధ్వానంగా మారాయి. కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్ అనుబంధ గ్రామం మోత్కుల బండ తండా, బోయపల్లితండా, భవనమ్మ తండా, ఆశమ్మకుంట తండాల రోడ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చిత్తడిగా మారి ప్రజలకు నరకయాతన కలిగిస్తున్నాయని ఆయా తండాల ప్రజలు వాపోయారు. మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడిందంటే చిత్తడిగా మారి కాలినడకతోనైనా వెళ్దామన్నా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ సారి వర్షాకాలంలో ఆయా తండాల రోడ్లు బురదమయంగా మారడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఆయా తండాలకు 108 వాహనం సైతం రాలేని దుస్థితి నెలకోవడంతో తండావాసులకు అవస్థలు తప్పడం లేదంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బీటీ రోడ్లను వేయాలని ఆయా తండాల ప్రజలు కోరుతున్నారు.

బొంరాస్‌పేట్ మండలంలో...

బొంరాస్‌పేట్,ఆగస్టు3,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి కురిసిన వర్షాలకు చెరువులు,కుంటలు,వాగులు నిండి ఆలుగు పారుతున్నాయి.ఆలుగులు,వాగులు పారడంతో రోడ్లు తెగిపోయి పలుగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజేక్టు, బురాన్‌పూర్ చిన్నవాగు ప్రాజేక్టు,మెట్లకుంట ఏల్లమ్మచెరువు,కోత్తూర్ వడిచర్ల తదితర గ్రామాల్లోని చెరువులు నిండాయి.కాకరవాణి నిండుగా ప్రవాహించడంతో మహంతీపూర్ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోని బయటకువెళ్ళలేని పరిస్థితి ఏర్పాడింది.గ్రామానికి రెండు వైపుల ఒకవైపు కాకరవాణి మరోవైపు యాలాల్ మండల వాగులు ఉండడంతో ఎటువెళ్ళేందు ఇబ్బందులు,గ్రామానికి మండల కేంద్రం నుండి వాగుపై వంతెన,సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇలాంటి ఇబ్బందులు ఏర్పాడుతున్నాయి.మండల కేంద్రం నుండి మెట్లకుంట గ్రామానికి వెళ్ళే రాహదారి,దుద్యాల్ మండలం హకీంపేట్ నుండి పోలేపల్లికి వెళ్ళే ప్రధానరహదారి బురదతోపాటు గుంతలు ఏర్పాడటంతో వాహనదారులు,ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోన్నారు. తుంకిమెట్ల అనుబంధ గ్రామామైన మాలేకాడిబావికి వెళ్ళే రోడ్డుపై కల్వర్టు లేకపోవడంతో రాకపోకలు ఆగిపోయాయి,బొంరాస్‌పేట్ పెద్దచెరువు ఆలుగు పారడంతో తుంకిమెట్ల నుండి మండల కేంద్రం వెళ్ళే రహదారి పైనుండి వరద నీరు ప్రవాహించడంతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పాడకుండా రెవేన్యూ, పోలీస్ సిబ్బంది అవసరమైన రక్షణ చర్యలు తీసుకున్నారు.

దౌల్తాబాద్ మండలంలో

దౌల్తాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్తః మండలంలోని దౌల్తాబాద్, బిచ్చాల్, సుల్తాన్‌పూర్, నాగసార్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు గుంతలమయంగా మారాయి. రోడ్లు అధ్వానంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. నిత్యం రాకపోకల విషయంలో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి

చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :

చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు(పరాన్నజీవులు) నులిపురుగులని ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయని పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి అని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ తెలిపారు. షాద్‌నగర్ వైద్యఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయలక్ష్మి నేతృత్వంలో కొత్తూర్ కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నులిపురుగల మాత్రలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లల కడుపులో నులిపురుగల ప్రక్రియ వల్ల పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయన్నారు. 1-19సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కొందరూ పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులి పురుగుల బారినపడి ఆనారోగ్యం పాలవుతున్నారని, చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయవచ్చన్నారు. చిన్నారుల్లో ఆరోగ్యకరమైన లక్షణాలను పెంపొందించేందుకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్‌చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, ఆంజనేయులు, రవినాయక్ తదితరులు ఉన్నారు.

వీరశైవ జంగం సమాజ అభ్యున్నతికి కృషి

- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్
- వీరశైవ జంగం సమాజ కార్యవర్గ సభ్యులకు సన్మానం

వీరశైవ జంగం సమాజ కార్యవర్గ సభ్యులకు సన్మానిస్తున్న శుభప్రద్ పటేల్.

తాండూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :

తాండూరు వీరశైవ జంగం సమాజ అభ్యున్నతికి తన వంతు తోడ్పాటు అందిస్తానని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ తెలిపారు. తాండూరు పట్టణంలోని భద్రేశ్వర దేవాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన జంగం సమాజ కార్యవర్గ సభ్యులను గురువారం రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్యాత్మికతకు పెద్ద పీఠ వేశారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జంగం సమాజానికి తగిన ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. జంగం సమాజానికి అండగా ఉంటామని అన్నారు. జంగం సమాజానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని శుభప్రద్ తెలిపారు. అనంతరం జంగం సమాజం సభ్యులు శుభప్రద్ పటేల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంగం సమాజ గౌరవ అధ్యక్షులు నీలకంఠం స్వామి, అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శిమఠవ నిరంజన్ స్వామి, కార్యవర్గ సభ్యులు పరమేశ్వర్ స్వామి, బసప్ప స్వామి, సంతోష్ కుమార్ స్వామి, చందు స్వామి, శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు భానుప్రసాద్, ఇందూర్ కుర్వ బాలు, విజయ్, హరీష్, శ్రీశైలం, సచిన్, నరేష్‌గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

గోవులకు రక్షణ కల్పించి ..తమ భూములు ఇవ్వాలి

-గోశాల నిర్వాహకుల తీరుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించిన గిరిజనులు

శంషాబాద్ ఆగస్టు3,ప్రభాతవార్త

రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలుపుతున్న గిరిజనులు

శంషాబాద్ మండలంలో పెద్ద షాపూర్ తండా గ్రామపంచాయతీలోని వ్యవసాయ భూమిలో ధ్యాన్ చంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాల నిర్వహిస్తున్నారు. ఈ గోశాలలోఓ దాదాపు 2000 వరకు గోవులు ఉండగా వాటి బాగోగులు చూడడం గోశాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తరచుగా గోవులు మృత్యువాత పడుతున్నాయని పరిసర పొలాలలకు చెందిన గిరిజనలు ఆందోళన వ్యక్తం చేశారు.గోశాల నిర్వాహకుడు దీపక్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గోవులకు సరైన గడ్డి మేత లేక అక్కడికక్కడే మృతి చెందుతున్నాయని గిరిజనులు ఆరోపించారు.పెద్ద సంఖ్యలో మరణిస్తున్న వాటిని పొలంలోనే జెసిబితో గుంతలు తీసి పాతి పెట్టడం వలన తీవ్ర దుర్గంధం కాలుష్యం ఏర్పడుతున్నందని దీనితో చుట్టుపక్కల ఉన్న పొలాల్లో పంటలు పండని పరిస్థితి ఏర్పడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా తమకు చెందిన వ్యవసాయ భూమి లీజుకు తీసుకొని తమతో కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధంగా ఆ భూమిలో షెడ్ల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారని మహేందర్ నాయక్ మరికొందరు గిరిజనులు ఆరోపించారు.నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్నందున తమ భూములు తమకి ఇవ్వాలని కోరుతూ శంషాబాద్ కొల్లూరు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.విషయం తెలుసుకున్న శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్ తన సిబ్బందితో వచ్చి అక్కడ పరిస్థితిని సమీక్షించారు.ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.కాగా తమ భూములు తమకిచ్చే వరకు ఇక్కడి నుండి లేచేది లేదని గిరిజనులు డిమాండ్ చేశారు.పశువులకు మేత సక్రమంగా అందించకపోవడంతో పాటు మోకాలి లోతు బురదలో వాటిని కట్టివేశారని దీనితో అనారోగ్యం పాలై వారంలో పది పశువులు చనిపోతున్నాయని మహేందర్ తెలిపారు.తమకు జరుగుతున్న అన్యాయంపై శంషాబాద్ తహసీల్దార్‌తో పాటు పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లకు ఫీర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

కెసిఆర్ పాలనలో రైతే రాజు

-జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

షాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త : దేశానికి వెనెముక అన్నం పెట్టే రైతన్న అని అలాంటి రైతన్నకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తూ రైతులను రాజును చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు రూపొందించి అమలు పరుస్తున్నారని రంగారెడ్డి జిల్లా జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో రూ.23లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతులను రాజును చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ....షాబాద్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్దిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీసీఈవో దిలీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్, డీపీవో శ్రీనివాస్‌రెడ్డి, డీఎల్‌పీవో శ్రీకాంత్‌రెడ్డి, ఏపీడీ నీరజరెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ దివ్య, ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్, మాజీ ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, సర్పంచ్ పొనమోని కేతనరమేష్‌యాదవ్, ఎంపీటీసీ అరుణఅంజనేయులు, నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీరాంరెడ్డి, రాజేందర్‌గౌడ్, రమేష్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నూతన పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్, జడ్పీటీసీ

వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

ఘట్‌కేసర్, ఆగష్టు 3, ప్రభాతవార్త: భారీ వర్షాలకు ములుగు జిల్లాలో నిరాశ్రయులైన బాధితులకు ఘట్‌కేసర్ స్ఫూర్తి ఆర్గనైజేషన్ నిత్యావసరాలతో పాటు వస్తువులను అందజేసింది. ములుగు జిల్లాలో ఇటీవల వరద కారణంగా ఇండ్లు మునిగిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు ఘట్‌కేసర్ నుంచి స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బియ్యం, 13 రకాల నిత్యావసర సరుకులు, బకెట్లు, చాపలు, దుప్పట్లు, కొవొత్తుల ప్యాకెట్లు, పైకప్పు పాలిథిన్ కవర్లు వ్యాన్‌లో అక్కడికి తరలించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా వరదముంపు బాధితులకు వాటిని పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి ఘట్‌కేసర్ నుంచి వస్తువులను సరఫరా చేసిన సంస్థ నిర్వహకులను ఆమె అభినందించారు. ఈకార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కుంటోళ్ల యాదయ్య, ఉపాధ్యక్షులు-కౌన్సిలర్ మేకల పద్మారావు, సీనియర్ జర్నలిస్టు పిట్టల శ్రీశైలం, అమేయ కృషి వికాస్ కేంద్రం ప్రతినిధి జిట్టా బాల్‌రెడ్డి, సామజిక కార్యకర్త సందుపట్ల జీవన్‌రెడ్డి, జర్నలిస్టు సుధాకర్, సంస్థ సభ్యులు కంది సత్యనారాయణ, కంది ప్రేమ్ కుమార్, బూరుగు చంద్రశేఖర్‌గుప్త, వరికుప్పల లింగస్వామి, మేకల సురేశ్, చిలుక గణేశ్, మేకల మధు, ఎర్ల మహేశ్, నయిమ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై మంత్రి అసెంబ్లీలో చర్చించాలి

ఘట్‌కేసర్, ఆగష్టు 3, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి శాసనసభలో ప్రస్తావించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ధర్మేంధ్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగించాలన్నారు. అసెంబ్లీ మంత్రి మల్లారెడ్డి కార్మికుల సమస్యను లేవనెత్తి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కె.జయచంద్ర, మున్సిపల్ కార్మిక నేతలు రాంచందర్, రాంకుమార్, గ్రామపంచాయతీ కార్మికులు సుజాత, శ్రావణి, జంగమ్మ, పెంటమ్మ, మహేశ్, ప్రవీణ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

పోచారం అన్నానగర్‌కు చెందిన శ్రీనివాస్ అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించేందుకు యాదిరెడ్డి 35 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు వెళ్తున్న విద్యార్థికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ వారు 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు చైర్మన్ సామల యాదిరెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నానగర్‌కు చెందిన గుండెబోయిన శ్రీనివాస్ అమెరికాలోని ఫోరిడాలో ఎమ్మెస్ సివిల్ ఇంజినీరింగ్ చదవడానికి వెళ్తున్న బీద విద్యార్థికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ గురువారం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బీదల అభ్యున్నతి కొరకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, ఎస్. కొండల్ రెడ్డి, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, ఎన్. నవీన్ పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి

మేడ్చల్ మున్సిపల్ 17వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ అర్చన సందీప్‌గౌడ్

మేడ్చల్, ఆగస్టు 3. ప్రభాతవార్త ః మేడ్చల్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అర్చన సందీప్‌గౌడ్ మేడ్చల్, ఆగస్టు 3. ప్రభాతవార్త ః వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని మేడ్చల్ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ అర్చన సందీప్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధి 17వ వార్డులో రూ. 5 లక్షల నిధులతో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని ఎప్పిటికప్పుడు వార్డులో వాటి పరిష్కారినికి పాటుపడుతున్నామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి, చైర్మన్ దీపికా నిర్సంహారెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు సందీప్ గౌడ్, మహేష్ యాదవ్, సాయికమల్, పరమేష్, ఇనాయత్, శంకర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుల్కచర్ల ఆగస్టు3,ప్రభాతవార్త; సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డా.మాధురి,సిహెచ్ఓ చంద్రప్రకాష్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా ఆల్బండజోల్ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని 302 మంది విద్యార్థులకు మాత్రలు అందజేశామని ఉమ్మడి చౌడాపూర్ కుల్కచర్ల మండలాల్లో కలిపి 14048 మంది విద్యార్థులకు గాను 12820 విద్యార్థులకు మాత్రలు మింగించి 91.21శాతం సాదించామని మిగతా 1228 విద్యార్థులకు ఈనెల 10 తేదీన అందజేస్థామని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన అంగన్‌వాడి టీచర్లకు,స్కూల్ ఉపాధ్యాయులకు, ప్రదానోపాధ్యాయులకు,వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బందికి ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాజిహుద్దిన్,పాఠశాల ఇంచార్జి హెడ్‌మాస్టర్ రవిందర్‌గౌడ్ మరియు ఉపాధ్యాయులు, ఏఎన్ఎమ్‌లు సుజాత,జంగమ్మ,ఆశా కార్యకర్తలు సునీత ,స్వరూప,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ చంద్రప్రకాష్,వైద్యులు

చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ ఆసుపత్రి వైద్యులు

నులిపురుగు మందులను విద్యార్థులకు ఇస్తున్న ఎంపిపి, జడ్పీటిసి

విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య భాష

విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ

మొయినాబాద్ మండలంలోని

మొయినాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట గ్రామ పరిధిలో ఉన్న చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో బాలికలకు వస్తున్న వర్షాకాల అనారోగ్య సమస్యలపై పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ ఆసుపత్రి సహకారంతో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఆసుపత్రి వైద్య బృందంతో చర్చించి వర్షాకాలం బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలను వివరించి వారికి వైద్య సేవలు అందించారు. విద్యార్థినులకు దంత, కంటి, ముక్కు, చెవి వ్యాధులకు సంబంధించిన వ్యాధులకు ఆయా వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. జలుబు, దగ్గు, కండ్లకలకలు వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గొంతు ఆస్తమా, హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య బృందానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిణకు అనుమతించిన ఆర్‌సిఓ డా.శారద వెంకటేష్‌కు కూడా ధన్యవాదాలు తెలిపారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్, ఆగస్టు 3 ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడ్తాల్ మండల కేంద్రంలో జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపిపి కమ్లి మొత్యానాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డిలు స్థానిక పీహెచ్‌సి డా. కిరణ్‌కుమార్‌తో కలిసి విద్యార్థినులకు నులిపురుగుల నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి, ప్రభుత్వం సరఫరా చేస్తున్న నులిపురుగుల నివారణ మందులను విద్యార్థినిలకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, ఆయుష్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో...

యాచారం, ఆగస్టు 3 ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల పరిధిలోని 1-19 సంవత్సరాల్లోపు విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యాధికారులు రాజ్యలక్ష్మి, ప్రియాంకలతో ఎంపిపి సుకన్య భాష, ఎంపీడీవో విజయలక్ష్మిలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల నిర్మూలన ఎదిగే పిల్లలకు ఎంతో అవసరమని, వారి ఎదుగుదలకు అనీమియా, పోషకాహార లోపం తొలగించుటకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రైతు రుణమాఫీ పట్ల బీఆర్ఎస్ నాయకులు సంబరాలు

మేడ్చల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

ఎదులాబాద్‌లో సీఎం కేసీఆర్‌కు క్షీరాభిషేకం చేస్తున్న సహకార సంఘం చైర్మన్ రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి, సోసైటీ డైరక్టర్లు

మేడ్చల్ మండలంలో...

మేడ్చల్, ఆగస్టు 3. ప్రభాతవార్త ః రైతుల కష్టాలు తెలిసిన ఏకైన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రైతులను అన్ని ఆదుకుని రైతు బాందవుగా మారారని పలువురు బీఆర్ఎస్ నేతలు అన్నారు. రైతు రుణమాఫీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించినందుకు గాను మేడ్చల్‌లో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, వైస్ ఎంపిపి వెంకటేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, విష్ణుచారి, రణదీప్‌రెడ్డి, అశోక్, యూనుస్‌పాష, సత్యనారాయణ, గణేష్, మధూకర్, సురేందర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలో...

ఘట్‌కేసర్, ఆగష్టు 3, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ 19 వేల కోట్ల రుపాయల రైతు ఋణమాఫీ చేసిన రైతుభాంధవుడని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో గురువారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. రైతు ఋణమాఫీ ప్రకటించినందుకు సోసైటీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం చేసి జైకేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ వైస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సోసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, గ్యార వెంకటేశ్, చందుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, జడిగె రమేశ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు చిలుగూరి మంకయ్య, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, సోసైటీ మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, గ్రామ ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొమిరెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు అల్లం శంకర్, నాయకులు నడిమింటి వెంకటేశ్, బాల్‌రాజ్, అంజనేయులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలో...

శామీర్‌పేట, ఆగస్టు 3, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రైతాంగంకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, రైతులకు రుణమాఫీ చేయటంతో రైతాంగంలో సంతోషంలో ఉన్నారని శామీర్‌పేట మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో రైతు రుణమాఫీ సందర్భంగ సిఎం కెసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగ మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగ ఉంటుందని సిఎం కెసిఆర్ రైతులకు రుణమాఫీ చేయటం అభినందనీయమన్నారు. దీంతో రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఆయన వివరించారు. ఆయా మండలాల్లో రైతులకు రుణమాఫీ చేయటం పట్ల రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జడ్పీకోఆప్షన్ జహీర్, సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, జామ్ రవి, సింగం అంజనేయులు, ఎంపిటిసి నాగరాజు, నాయకులు దాసరి బాబు, వంగ వెంకట్‌రెడ్డి, జ్యోతి, బిఎన్ఆర్, అశోక్, రవి, బుద్ది అంజనేయులు పాల్గొనగా, అదే విధంగ శామీర్‌పేట గ్రామంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ ఆధ్వర్యంలో పలువురు రైతులు పాల్గొని సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సిఎం కెసిఆర్ రైతుల పక్షపాతి అని, రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎండి అప్జల్‌ఖాన్ అన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి,ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,సర్పంచులు, తదితరులు

శామీర్‌పేటలో రైతులకు సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి.అప్జల్‌ఖాన్,పలువురు రైతులు

గొర్రెల యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: జడ్పీ చైర్మన్

అవుశాపూర్‌లో గొర్రె కావరులకు ప్రభుత్వ సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ ఎం. శరత్ చంద్రారెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న గొర్రె పిల్లల యూనిట్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో గురువారం గొర్రె పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని 9 యూనిట్లకు యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి పద్మిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కొరకు సబ్సిడీపై గొర్రెలను అందజేస్తుందని అన్నారు. వీటిని గొర్రె కాపరులు సద్వినియోగం చేసుకుని గొర్రెలు రెట్టింపు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె. అంజిరెడ్డి, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, కె. మల్లేశ్, కుశలవరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మండల గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు మేకల కుమార్, స్థానిక నాయకులు ఏనుగు మల్కేందర్ రెడ్డి, కె. వామన్ రెడ్డి. ముద్దం లక్ష్మయ్య యాదవ్, గ్రామ గొర్రె కాపరుల సంఘం నాయకులు భాను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిహాది ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

కొత్తూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలికలోని ముఖ్య కూడలిలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జిహాదీ ఉగ్రవాధుల దిష్టి బొమ్మ దహనం చేశారు. భజరంగ్‌దళ్ విభాగ్ సాహు సంయోజక్ గూడెం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హర్యానా రాష్ట్రంలో మేవత్ ప్రాంతంలోని పురాతనమై నటువంటి శివాలయం ఉంది. అక్కడ కొన్ని వందల సంవత్సరాలుగా శ్రావణమాసం మొదటి సోమవారం రోజున పెద్ద ఎత్తున్న భక్తులు ర్యాలీగా వెళ్లి శివాలయంలో పూజలు నిర్వహిస్తారు. ఈసంవత్సరం కూడా అదేవిధంగా వెళ్తుంటే జిహాది ముసుగులో ఉన్నటువంటి కొంతమంది ముస్లింలు ఆ ర్యాలీపైన రాళ్లతో, పెట్రోల్ బాంబులతో దాడి చేయడం జరిగింది. దాడిలో ఎంతోమంది గాయపడడం జరిగింది. ఇద్దరు కానిస్టేబుళ్లతో పాటు దాదాపుగా 8మంది మరణిం చడం జరిగింది. భారీగా ఆస్తి నష్టం జరిగింది. హిందువుల పైన హిందువుల ఆస్తులపైన సం స్కృతి, సంప్రదాయాలపైన ఈ జిహాది ముక్కలు దాడులు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్కడున్నటువంటి శివాలయంలో ఎటువంటి పూజలు జరగకూడదని హిందువులపై ఈ విధంగా దాడి చేస్తే అక్కడికి ఎవరూ వెళ్లారని భావించి, ఈ దాడి చేయడం జరిగింది. ఈ జిహా ది మూకలకు భజరంగ్‌దళ్ హెచ్చరిస్తుంది. ఈహిందూ సమాజంపై మీరు ఎన్నిదాడులు చేసిన చూస్తు ఉంటారులే వీళ్లు చేతకాని వాళ్లు అని మీరు భావిస్తున్నారు కానీ ఏదో ఒక రోజు తిరిగి దాడి చేస్తే మీరు తట్టుకోలేరని,మీరు ఎక్కడ ఉన్న ఈడ్చుకుంటూ వచ్చి ఇంతకు పదిరెట్లు పెద్ద ఎత్తున్న మీపై దాడి చేస్తారని గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భజరంగ్ దళ్ మండల సంయోజక్ శివకుమార్‌చారి, రాజేందర్, ప్రవీణ్, జుగేష్, కార్తీక్, సుమన్, సోను, ప్రశాంత్, సూరజ్, గణేష్, హర్షవర్ధన్, సందీప్, మురళి తదితరులు ఉన్నారు.

జిహాది ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భజరంగ్‌దళ్ సభ్యులు

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

బొంరాస్‌పేట్,ఆగస్టు3,ప్రభాతవార్త ః జాతీయ నులిపురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది.బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా చిన్న పిల్లల నుండి 19సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలందరికి వైద్యశాఖ అధ్వర్యంలో మాత్రలను పిల్లలకు పంపిణీ చేశారు.నులిపురుగు ఉన్న పిల్లలకు పోషకాహార లోపం,రక్తహీనతలతో ఎప్పుడు అలసటగా ఉంటారు.వారిలో శారీరక పెరుగుదల,మానసిక అభివృద్ధి తక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు.నులిపురుగులు రాకుండా మీ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోపాటుగా కాళ్ళకు చెప్పులు ఎప్పుడు ధరించాలి.భోజనంకు మందు తర్వత చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వార నులిపురుగులను నివారించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్,వినోద్,రాజేశ్వరీ,శివరాజ్,మాణిమాల,ఎంపిటీసి నారాయణరెడ్డి ,సర్పంచ్ వెంకటమ్మ,ఉపాధ్యాయులు సురేష్,శ్రీనివాస్,రాఘవేందర్ యాదవ్,వార్డు సభ్యులు, ఎఎన్ఎం,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌ఓబీ నిర్వాసితులకు పరిహారం, స్థలాల కోసం వినతి

మంత్రి మల్లారెడ్డికి ఆర్‌ఓబీ బాధితుల వివరాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవరెడ్డి తదితరులు

ఘట్‌కేసర్, ఆగష్టు 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన నిర్వాసితులకు సరైన నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఇచ్చిన పట్టాలకు స్థలాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి వినతిపత్ర ం అందజేశారు. వంతెన నిర్మాణంలో భాగంగా రహదారికి ఇరువైపులా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న 125 మంది బాధితుల వివరాలను మంత్రికి అందజేసి ఈవిషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సరైన న్యాయం చేయాలని కోరారు. శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా గురువారం మంత్రి మల్లారెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసి రైల్వే వంతెన బాధితుల పరిహారం, పట్టాలకు స్థలాల కేటాయింపుపై కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు వారు తెలిపారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ , మాజీ ఎంపీటీసీ సభ్యులు మేకల నర్సింగ్ రావు, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్‌లు మంత్రిని కలిశారు.

ఘట్‌కేసర్ తహసీల్దార్‌గా క్రిష్ణ బాధ్యతల స్వీకరణ

ఘట్‌కేసర్, ఆగష్టు 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల తహశీల్దార్‌గా జి.క్రిష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆధేశాల మేరకు మేడ్చల్ జిల్లాలో 14 మంది తహశీల్దార్‌లను జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ బదిలీ చేశారు. ఘట్‌కేసర్‌లో మూడున్నర సంవత్సరాల పాటు తహశీల్దార్‌గా పనిచేసిన విజయలక్ష్మి పదోన్నతిపై భద్రాచలం ఉపకలెక్టర్‌గా వెళ్లారు. ఈమేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహించిన క్రిష్ణను కలెక్టర్ ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఈసందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో సమావేశమయ్యారు. నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి నూతన తహశీల్దార్ క్రిష్ణను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో గిర్దావర్ అలేఖ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శామీర్‌పేట,ఆగస్టు 3,ప్రభాతవార్త : శామీర్‌పేట పెద్దమ్మ కాలనీకి చెందిన సాతనోళ్ల బసప్ప(45) గాంధీ ఆసుపత్రిలో చికిత్స ప

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

తలకొండపల్లి ఆగస్టు3,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన యస్మిన్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 1లక్ష 25వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమార్, వార్డు సభ్యుడు యాదయ్య, శ్రీరామ్, కో ఆప్షన్ బుచ్చయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు దస్తగిరి, గోవర్ధన్ గౌడ్, మోహన్ లాల్, రాజు గుప్తా, సుధాకర్, శ్రీశైలం, బంధులాల్, వెంకటయ్య, చెన్నకేశవులు, సుల్తాన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఆగస్టు3,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామపంచాయతీకి చెందిన పాత్లావత్ బిచ్చ నాయక్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి ప్రగాఢ సానూభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు జీర్యా నాయక్, వడ్త్య జగన్, కొర్ర తావుర్య నాయక్, వంకడవత్ రమేష్, వంకడవత్ గోపాల్, పత్లావత్ వెంకటేష్, పల్త్య రఘు, పల్త్య ధర్మ, రత్లావత్ తిరుపతి, రమేష్, బిచ్చు, రంజ్యా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

తలకొండపల్లి ఆగస్టు3,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల కేంద్రంలో, చంద్రధన గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు నివారణ మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నులిపురుగుల నిర్మూలనంలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి ఈ మాత్రలు కచ్చితంగా వేసుకోవాలని విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుకొని ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజన వసతులను పరిశీలించి విద్యార్థులతో పాటు అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య, బక్కి కుమార్, ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, మెడికల్ ఆఫీసర్లు, కల్పన, సైదమ్మ, ప్రధానోపాధ్యాయులు భగవాన్ రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ శంకర్, వార్డు మెంబర్లు, ఎఎస్ఎంలు, ఆశావర్కర్లు, నర్సింహా, యాదగిరిరెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ నేత మృతి

-కంట తడిపెట్టిన వీర్లపల్లి శంకర్

నర్సింహా మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్

నందిగామ ఆగస్టు3,ప్రభాతవార్త :
నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఉప సర్పంచ్ సీతారాం సోదరుడు ఎం. నర్సింహా బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. 1986 సంవత్సరపు పూర్వ విద్యార్థి నర్సింహా మృతి పట్ల టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతికి గురై హుటాహుటిన అప్పరెడ్డి గూడకి వచ్చి తన చిన నాటి మిత్రునికి సంతాపం తెలిపారు. 1993లో షాద్‌నగర్ పట్టణంలో నట్‌రాజ్ హేయిర్ కటింగ్ సెలూన్ పెట్టి ఎంతో మంది ప్రముఖులకు, అధికారులకు సేవలందించారు. కళాకారుడిగా చిత్రపరిశ్రమలో పనిచేసి మండలానికి వన్నెతెచ్చారు. ప్రముఖనటుడు ప్రభాస్ నటించిన ఈశ్వర్ సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. మృదుస్వభావి, నవ్వుతూ పలకరించే నర్సింహ్మా మృతితో నియోజకవర్గంలోని ఆయా పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నర్సింహ్మా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. చిన్ననాటి ఆప్తమిత్రునికి తోటి స్నేహితులు శివ్వగల్ల దానియెలు బాబు, దార యాదయ్య, విఠల్, మల్లారెడ్డి, సట్టి వెంకట్ రెడ్డి, చిందం నర్సింలు, రంగం అంజయ్యలు అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి విడ్కోలు పలికారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులో దూసుకుపోవచ్చు

కందుకూరు, అగస్టు 3, ప్రభాతవార్త: విద్యార్థులు అరోగ్యంగా ఉంటేనే ఆనందంగా చదువుకునే అవకాశం ఉంటుందని విద్యార్థులు అరోగ్యంగా ఉండడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కందుకూరు జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎంపిపి మందజ్యోతిపాండు లు పేర్కొన్నారు. వైద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నప్రారంభమైన డివార్మింగ్ (నులిపరుగుల నివారన) కార్యక్రమాన్ని మండల పరిదిఓని ఆదర్శ పాఠశాలతో పాటు లేమూరు ఉన్నత పాఠశాలలో ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తి అక్షర సత్య మన్నారు. ప్రజారోగ్య పరిరక్షనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఒక వైపు విద్యకు పెద్దపీట వేస్తునే చదువుకునే విద్యార్థులు అరోగ్యంగా ఉండాలని వైద్యసేవలతోపాటు పాఠశాలలో మౌళిక సదుపాయా లను కల్పింస్తుందరి పాఠశాల అవణలో పరిశుబ్రతను పచ్చదనానికి ప్రాదాన్య త పోషకాలతో కూడిన అహరాన్ని ఇస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వి నియోగం చేసుకుని ఉన్నతస్తానాలను సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శమంతప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, మేఘనాద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కార్తీక్, పరంజ్యోతి, అయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, నాయకులు వైద్య సిబ్బంది, పాఠశాలల ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలలలో డివార్మింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

చిన్నగోల్కొండలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నందిగామలో రైతు రేణమాఫీ సంబరాల్లో ర్యాలీగా వెళ్తున్న నాయకుల దృశ్యం

ఆమనగల్లులో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రైతు పక్షపాతి సిఎం కెసిఆర్

శంషాబాద్ మండలంలో...

శంషాబాద్ ఆగస్టు3,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ పట్ల తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ గురువారం చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్ ఆధ్వర్యంలో కెటిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యురాలు నీరిటి తన్విరాజు ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి మాట్లాడుతూ...నిరంతరం రైతుల కోసం వారి సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫీకి ఆమోదం తెలిపారని అన్నారు. దీనివల్ల దాదాపు రెండు కోట్ల రూపాయలు రైతులకు లాభం చేకూరుతుందని దవణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు, సొసైటీ డైరెక్టర్ బాల్య నాయక్, జనార్ధన్, విజయలక్ష్మి, ఉప సర్పంచ్ నవారు జగన్‌మోహన్ రెడ్డి, ఎం. రవి, హీరే కార్ శివాజీ ,రైతులు ధనపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, అనంతరెడ్డి, కుమ్మరి యాదయ్య, గడ్డం అశోక్ యాదవ్, పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, మక్తర్ సుభాన్, సాయి గౌడ్, సీఈవో యాదయ్య, జగపతి, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి ఆగస్టు3,ప్రభాతవార్త : రైతు పక్షపాతి సిఎం కెసిఆర్ అని రుణమాఫీతో మరోసారి నిరూపించారని రాష్ట్రంలోని రైతులంతా సిఎం కెసిఆర్ వెంటే ఉన్నారని సిఎం కెసిఆర్ రైతు సంక్షేమం కోరే గొప్ప నాయకుడని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పద్మ నర్సింహా ముదిరాజ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కెసిఆర్ చిత్రపటానికి రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి గ్రామ రైతు సమితి అధ్యక్షుడు పాండు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంజయ్య, పాషా, యాదయ్య, చలిచీమల మల్లేష్, గణేష్, వెంకటాచారి, రైతులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో...

నందిగామ ఆగస్టు3,ప్రభాతవార్త : రైతుబాంధవుడు సిఎం కెసిఆర్ రైతు రుణమాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ప్రత్యేక అలంకరణతో కాడేడ్లకు పూజలు చేసి బాజాభజంత్రీల మధ్య, టపాకాయలు కాలుస్తూ రైతు వేదిక కేంద్రం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ మాట్లాడుతూ...లోకానికి అన్నంపంచే అన్నదాతలకు బరోసా ఇస్తూ రైతురుణమాఫీ చేయడం సువర్ణాధ్యాయమన్నారు. రుణమాఫీ చేస్తూ రైతుల పక్షపాతిగా నిలిచిన సిఎం కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్, నందిగామ ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి. అశోక్ ,మాజీ చైర్మన్ ఎం. విఠల్, వార్డు సభ్యుడు చెన్నయ్య, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్, డైరెక్టర్ దార సురేష్, బీఆర్ఎస్ నాయకులు తోట మహేందర్, ఆవుల ఆంజనేయులు, శివ్వగల్ల రమేష్, తుప్పుడు కిష్టయ్య, పాల్మకుల పెంటయ్య గౌడ్, ఎకుల యాదయ్య, జాంగారి రాములు, ఎర్రగారి నరేష్, తెలంగాణ విద్యార్థి సంఘం నాయకుడు ,తుప్పుడు నర్సింలు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో...

ఆమనగల్లు, ఆగస్టు03, ప్రభాతవార్త: రైతు సంక్షేమాభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని ప్రాధాన్యతను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్నారని జడ్పీటీసీ అనురాధపత్య నాయక్ అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ఆమె కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. గురువారం రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈసంధర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు తెలంగాణ ప్రభుత్వం సాహసోపేతమైన పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో దోనాదుల కుమార్, ఎంపీటీసీలు సరితపంతునాయక్, సర్పంచ్ సోనశ్రీనునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్‌గౌడ్, ఎంగలి బాలకృష్ణ, సయ్యద్ ఖలీల్, రాములుయాదవ్, రమేశ్‌నాయక్, సురమళ్ళ సుభాష్, ప్రశాంత్‌నాయక్, ఎనుముల రమేశ్, రూపం వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, శివకుమార్, ఆనంద్, ఖుద్దూష్, నర్సింహ్మా, వడ్డె వెంకటేశ్, రంజిత్, కొమ్ము ప్రసాద్, శివ, యాదగిరి, భీమయ్య, గణేశ్, జంతుక అల్లాజీ, రాములు, పర్వతాలు తదితరులు ఉన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు, అగస్టు 3, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫి, విఆర్ఎలను, ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన సందర్భంగా గురువారం కందుకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె జయేందర్ అధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు యస్ రాజశేఖర్‌రెడ్డి, అర్‌బిఎస్ అధ్యక్షులు క్రిష్ణ రాంభూపాల్‌రెడ్డి, నాయకులు చిర్ర సాయిలు, మేగఘనాద్ రెడ్డి, సామయ్య, విష్ణ్వేశ్వర్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, కార్తీక్, జయమ్మ, అనంద్, రామక్రిష్ణారెడ్డి, పాండురంగారెడ్డి, క్రిష్ణారెడ్డి, అశోక్, మహేందర్‌రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, పాండుగౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో..

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 3,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిశేఖం చేశారు. రాష్ట్రంలోని రైతులకు రుణమాఫి చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వజ్రలింగం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, నాయకులు కొండి యాదయ్య, అక్రమ్, శేఖర్, చంద్రబాబు, రాములు, మానెయ్య, కొండి యాదయ్య, మోతిలాల్‌నాయక్, అంజయ్య, శ్రీను, బాబయ్య, రాజు, శ్రీశైలం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50లక్షలతో ప్రహరీ నిర్మాణం

సర్పంచ్ నర్సింహ్మారెడ్డితో కలిసి ప్రహారీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు03, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ భవన ప్రహారీకి గురువారం వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి శంఖుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులు 2.50లక్షలతో ప్రహారీ గోడను నిర్మిస్తున్నారు. ప్రహారి భద్రత లేకపోవడంతో పలు ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద పలు సమస్యలు తలెత్తున్నాయని ఫిర్యాదులు రావడంతో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి తన నియోజకవర్గ నిధుల నుండి నిధులు కేటాయించారు. ఈమేరకు సర్పంచ్ నర్సింహ్మారెడ్డితో కలిసి పనులు ప్రారంభించారు. కాగా మండల అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తున్నట్లు వైస్ఎంపీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సర్పంచ్ నర్సింహ్మారెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొప్పు జంగయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, మురళి, కడారి వెంకటేశ్, రాజు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు దోహదం : వైస్ ఎంపీపీ జక్కు

ప్రతిబిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవని, తల్లిపాలలో ఉండే పోషకాలు బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు దోహదపడుతాయని మండల వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. మంగళపల్లి గ్రామంలో ఐసిడీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, నిట్టనారయణ, ఉపసర్పంచ్ కొప్పు సాయికుమార్‌లు హాజరైనారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన వారోత్సవాల అవగాహన సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న పోషకాహారాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు, సలహాలు అందించిన వ్యవసాయాధికారిణి

కనకమామిడి, అప్పిరెడ్డిగూడ గ్రామాల్లో పంటలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్న మొయినాబాద్ మండల వ్యవసాయాధికారిణి రాగమ్మ

మొయినాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:
మొయినాబాద్ మండల వ్యవసాయాధికారిణి రాగమ్మ కనకమామిడి, అప్పిరెడ్డిగూడ గ్రామాల్లో పంటలను గురువారం పరిశీలించారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించారు. ముఖ్యంగా పత్తి మొక్కల ఆకులు ఎర్రబడి ఆ తర్వాత రాలిపోతున్న విషయం తెలుసుకున్న వ్యవసాయాధికారిణి రాగమ్మ ఇందుకు ప్రధాన కారణం మెగ్నీషియం లోపమని అన్నారు. దీనిని నివారించేందుకు 19.19.19 అనే మందును ఒక కిలో చొప్పున పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. లీటరు నీటికి పది గ్రాముల చొప్పున మెగ్నీషియం సరఫరాను కలిపి కావలసిన వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు. పంట 30 నుంచి 50 రోజుల వ్యవధిలో ఉన్నందున రసంపత్ర పురుగులు పంటను ఆశిస్తాయని, దీనికి నివారణకు గాను మౌనం కోటపస్ 1.6 మిల్లీ లీటర్లు లేదా ఇత్రానిల్ 2 మిల్లీ లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

పేద విద్యార్థులకు అండగా బిఎన్‌రెడ్డి ట్రస్టు : సర్పంచ్ ఉదయశ్రీ

విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ

యాచారం, ఆగస్టు 3 ప్రభాతవార్త
పేద విద్యార్థులకు బిఎన్‌రెడ్డి ట్రస్టు అండగా నిలుస్తుందని నందివనపర్తి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ తెలిపారు. గురువారం మండలంలోని మాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యార్థులే కాకుండా పొరుగు జిల్లాల విద్యార్థులకు కూడా ఉచిత బస్‌పాస్‌లు అందజేస్తుందుకు సంతోషంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపో మేనేజర్ సరస్వతి మాట్లాడుతూ విద్యార్థుల కోసం సమయానుగుణంగా బస్సులను నడుపుతామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ల జంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు వరల క్ష్మి, ఉపాధ్యాయులు అంజయ్య, ఆర్‌టిసి అధికారులు సదానందం, బాల మల్లేష్, ప్రవీణ్, గంధం యాదగిరి, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు మహ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలి

మొయినాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్‌మెన్ విభాగం చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మొయినాబాద్ మండలం ఎంపిడిఓ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించి వారితో పాటు దీక్ష శిబిరంలో మహేందర్ ముదిరాజ్ కూర్చున్నారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పంచాయతీ సిబ్బంది తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో..

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 3,(ప్రభాతవార్త): గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె 29వ రోజుకు చేరుకున్న సందర్భంగా వంట వార్పు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె చేసే వద్దనే వంట చేసి బోజనాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బుద్దుల జంగయ్య మాట్లాడుతూ..ప్రభుత్వం జెఏసి నాయకులతో చర్చలు జరిపి పంచాయితీ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. పంచాయితఈ కార్మికులకు పీఎస్, ఈఎస్ఐ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల ఇంచార్జ్ గోపాల్, ఏఐటీయుసి మండల నాయకులు రమేష్, యాదయ్య, కారోబార్‌లు వీరేష్, గోపాల్, తిరుమలేష్, శంకర్, రమేష్, జంగయ్య, పాపయ్య, ఈదమ్మ, లక్ష్మమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కెల్లా విద్యాదానం గొప్పది

మొయినాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కెల్లా విద్యా దానం గొప్పదని భావించి మొయినాబాద్ మండలంలోని జీనుగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాల పై కప్పును తన సొంత నిధులలో మరమ్మత్తులు చేయించినట్లు ఆ గ్రామ మాజీ ఎంపిటిసి డప్పు ఆనంద్ అన్నారు. పై కప్పు శిథిలావస్థకు చేరి వర్షపు నీరు రావడంతో పాఠశాలలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా సర్పంచ్, పంచాయతీ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. దీంతో తన సొంత నిధులతో ఈ పని పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు, పాఠశాలకు ఇంకా ఎలాంటి సహాయం కావాలన్నా తాను అందిస్తానని తెలిపారు. ఆగస్టు 15న జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి, విద్యార్థులకు అవసరమైన బహుమతులను అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

పింఛన్లు ఇప్పించాలని వినతి

ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న పించను లబ్ధిదారులు

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 3,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన వృద్దులు, వికలాంగులు, వితంతువులు పించన్లు ఇపించాలని గురువారం ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తమ గ్రామంలో పంచాయితీ కార్యదర్శి లేకపోవడం వల్లన పించన్ల కోసం ధరకాస్తు చేసుకునే వీలు లేకుండ పోయిందని వారు ఇచ్చిన వినతి పత్రంలో పెర్కొన్నారు. ప్రభుత్వం తమ గ్రామంలో ఉన్న పంచను లబ్దిదారులను గుర్తించి పించన్లు మంజురు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సలీమ్, యాదగిరి, నర్సింహులు, అంజనేయులు, ఉన్నారు.

మూడోసారి రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎన్నికైన మామిడి భీమ్‌రెడ్డి

మామిడి బీమ్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు

కొత్తూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త : హైదరాబాద్ రెడ్‌క్రాస్ చైరెమ్‌గా కొత్తూర్ మండలం

విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

దౌల్తాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్తః
నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల పరిధిలోని దేవరఫస్లాబాద్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 9864 మంది విద్యార్థులకు మాత్రలు వేయాల్సి ఉండగా 8870 మంది విద్యార్థులకు మాత్రలు వేసినట్లు తెలిపారు. మిగతా వారికి ఈ నెల 10న మాత్రలు వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రామకృష్ణ, సిబ్బంది రఫీ, రఘు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శరవేగంగా మిషన్ భగీరథ పనులు

మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న అధికారులు, సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి

కడ్తాల్,ఆగస్టు 3 ప్రభాతవార్త :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా పట్టణాలకు, గ్రామాలకు, పల్లెలకు, తండాలకు,తాగునీటి సమస్యలు తీరాయని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, డివిజనల్ ఇంజనీర్లు మోహన్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డిలతో కలిసి గ్రామంలో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. శరవేగంగా దినదినాభివృద్ధి చెందుతున్న కడ్తాల్ మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా మంచినీటి సరఫరా కొరకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఈ తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వెంటనే పూర్తిచేయాలని, అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంకులను (3,00,000 లీటర్లు) రోజుకు రెండు పర్యాయాలు మిషన్ భగీరథ నీటితో నింపి గ్రామంలో నీటి సరఫరా అందించాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన సాయిరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఒకలక్ష లీటర్ల నీటి బ్యాంకును ఎస్ఈ స్థానిక సర్పంచ్, డీఈలతో కలిసి పరిశీలించారు. 35 లక్షల వ్యయంతో నిర్మించిన నీటి ట్యాంకును త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ గతంలో 2,3 వార్డులకు అనుసంధానం చేసే విధంగా మరొక లక్ష లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు నివేదికలు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంచినీటి నివారణకు సత్వరమే స్పందించి సహాయ సహకారాలు అదిస్తున్న స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, డైరెక్టర్ లాయ్ అలీ, కాలనీవాసులు రాజేందర్‌గౌడ్, శ్రీశైలం, వాసుదేవరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి కాసాని వీరేశ్ విరాళం

దోమ.ఆగష్టు 3 ప్రభాతవార్త :
మండల పరిదిలోని గుండాల్ గ్రామంలో మైసమ్మ గుడి నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ పర్గి నియోజకవర్గం ఇంచార్జి కాసాని వీరేశ్‌ను గ్రామస్తులు ఆహ్వానించారు. దింతో గురువారం నాడు గ్రామములో పర్యటించి గుడి నిర్మాణం స్థలంను పరిశీలించారు. గుడి నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గ్రామములో తెలుగుదేశం పార్టీ అబిమానంపై కొందరు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ సాంస్కృతిక విభాగం అద్యక్షులు చంద్రహాస్, నాయకులు బెస్తనర్సిములు, రామన్నమాదిగ, డాక్టర్‌రాములు, కృష్ణ, మాజిఎంపిటిసి సత్యనారాయణ,
సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్,ఆగష్టు 3ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తు పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ బి.విజయ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా నుంచి కొడంగల్ తహశీల్దార్‌గా బదిలీపై వచ్చిన ఆయన గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు,మెబైల్ ఈవీఎం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఓటరు నమోదు ప్రక్రియతో పాటు ఈనెల 21న డ్రాఫ్ట్ నోటిఫికేషఫన్ జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. అలాగే అక్టోబర్ 1న ఫైనల్ పబ్లికేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని 275 ఎన్నికల పోలింగ్ బూత్‌లను పరిశీలించడం జరుగుతుందన్నారు. కొడంగల్ మండలానికి సంభందించి ఉడిమేశ్వరం, ప్యాలమద్ది, పర్సాపూర్ తదితర గ్రామాల్లో గతంలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మార్చడం జరిగిందన్నారు. వివిధ పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిశీలించి

ఈవీఎంలపై అవగాహనను పరిశీలిస్తున్న నూతన తహశీల్దార్ విజయ్ కుమార్

ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తానన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్, ఎన్నికల డీటీ శివకుమార్‌లతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా నూతన తహశీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బి.విజయ్‌కుమార్‌ను కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించారు. ఇదిలావుండగా ఇదివరకు ఇక్కడ తహశీల్దార్‌గా కొనసాగిన బుచ్చయ్య హైద్రాబాద్‌కు బదిలీపై వెళ్ళారు.

కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే రైతు రుణమాఫీ

నాగసాన్‌పల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నికల్లో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి

కోట్‌పల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త;
కాంగ్రెస్ దెబ్బకు దిగోచ్చిన బీఆర్ఎస్ పార్టీ అగమేఘాల మీద రుణమాఫీ పై ప్రకటన చేయడం కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే రైతు రుణమాఫీ అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నర్సింహారెడ్డి అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ కమిటీ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే వంటగ్యాస్ రూ. 500 కే, ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే కనీస పింఛన్ రూ. 5 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి ఏడాది 2, లక్షల ఉద్యోగాల భర్తీ అన్ని పంటలకు గిట్టుబాటు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయం భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు సాయం భూమి లేని ఉపాధిహమి రైతు కూలీలకు రూ. 12 వేలు సాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేసింది ఏమి లేదని తెలంగాణ రాష్ట్ర ప్రజలంత గమనిస్తురన్నారు. కేసీఆర్ ఓటమి భయం పట్టకుందని అందుకే భయంతో రైతులకు రుణమాఫీ ఆగమేఘాల మీద ప్రకటన చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మరిచిపోయరన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైందన్నారు. దళితులకు, దళితబంధు, బీసీలకు బీసీ బంధు అని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడం కాయమన్నారు. ఇందులో నాగసాన్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా సామల జనార్ధన్‌రెడ్డి, ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌నాయక్, బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, రాంపూర్ మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రాంచెంద్రరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఏసు, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి ,మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

-ఎస్‌బిఎం కేంద్ర బృందం వినీత్,శైనీ,అరున్

పెద్దేముల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:
బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు కంకణ బద్దులై కృషిచేయాలని స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బిఎం) కేంద్ర బృందం అసెటర్లు వినీత్,శైనీ, అరుణ్‌లు పిలుపునిచ్చారు. పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి, మారెపల్లి, మారెపల్లితాండా గ్రామాలలోని స్వచ్ఛ భారత్ ద్వారా నిర్మించిన మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను, కంపోస్ట్‌షేడ్, పాఠశాలలోని మరుగుదొడ్లను గురువారం కేంద్ర బృందం అసెటర్లు పరిశీలించారు. స్వచ్ఛ భారత్ ద్వారా ఆయా గ్రామాల లోని నిర్మించినటువంటి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను సరియైన పద్దతిలో ప్రజలు ఉపయోగించుకుంటున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధి కలలు గన్న పరిశుభ్ర భారతవనిని సాధించడమే స్వచ్ఛ భారత్ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అవసరమని అన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతో దోహదం చేస్తాయని,అందుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మన్‌సాన్‌పల్లి గ్రామంలో 161 ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం పట్ల వారు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ యంఏ క్రిష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, డిఎల్‌పిఓ శంకర్‌నాయక్, యంపిడిఓ లక్ష్మప్ప,ఎస్‌బిఎం జిల్లా కోఆర్డినేటర్ రవి,అసిస్టెంట్ కోఆర్డినేటర్ లక్ష్మి,సర్పంచ్‌లు రుక్కిబాయి, బలవంతురెడ్డి పాండు నాయక్, ఉపసర్పంచ్ సంతోష్, టీఏలు అంజిలయ్య, ప్రవీన్‌కుమార్, సీసీలు సయీద్, వెంకటేశం, నర్సమ్మ, పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం అసెటర్లు

యాచారం మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

యాచారం, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండలంలోని యాచారం, మొగుళ్లవంపు గ్రామాల్లో గురువారం ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ శిబిరాలను ఎంపిపి కొప్పు సుకన్య భాష ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించారు. రైతులు గ్రామాల్లో శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి కొప్పు సుకన్య భాష మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి పశు పెంపకందారులు ఎలాంటి రోగాలు లేకుండా రోగ నిర్ధారణకు టీకాలు తప్పనిసరి అన్నారు. టీకాలు వేయకపోతే రోగాల బారిన పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు రేఖ, కార్యదర్శి తిరుపతయ్య, జంగయ్య, రైతులు బుగ్గయ్య, నారిమళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్న ఎంపిపి, పశు వైద్యాధికారుల

కోట్‌పల్లి మండల ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోట్‌పల్లి మండల ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు,

మంబాపూర్‌లో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

.సీఎం కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కొడంగల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతు బాంధవుడు కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చౌడపూర్ మండలంలో...
చౌడపూర్ ఆగస్టు3,ప్రభాతవార్త : మండల పరిధిలోని మక్త వెంకటాపూర్‌లో రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించాలని ప్రకటించిన సందర్భంగా జడ్పిటిసి రాందాస్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాందాస్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమం కోరుకునే వ్యక్తి రైతు బాంధవుడు కాబట్టి రైతు రుణమాఫీ చేయడం రైతులకు అండగా నిలవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిలుకల సత్యమ్మ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, యువ నాయకులు చిలుకల శంకర్, రైతు అధ్యక్షుడు జంగయ్య, జరుపుల వెంకట్, నుర్య నాయక్, లింగ్య నాయక్, శంకర్, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి మండలంలో...
కోట్‌పల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త; తెలంగాణ ప్రజలకు తెలంగాణ రైతాంగానికి ఏ సందర్భంలో ఏం కావాలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలుసని తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా అయన చిత్ర పట్టానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, మండల పార్టీ సీనియర్ నాయకులు లక్కాకుల మల్లేశం, పతంగేపాండు, మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి, కుమ్మరి లాలప్ప, ఇందోల్ సర్పంచ్ రామచందర్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, సుశీల్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో...
పెద్దేముల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: దేశానికి వెన్నెముక అన్నం పెట్టె రైతన్నకు రాష్ట్ర సిఎం కేసిఆర్ అడుగడుగున అండగ నిలుస్తు రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని సర్పంచ్ ఆర్.శ్రావన్ అన్నారు. రైతుల రుణమాఫీ సెప్టెంబర్ రెండవ వారంలోపు పూర్తి చేయాలంటు సిఎం కేసిఆర్ ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తు గురువారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంగెం వెంకటయ్య, మారుతి, సంగెం చంద్రప్ప, తాడి అంజిలయ్య, యాసని ఎల్లప్ప యేసు, కుమ్మరి అంజి, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ మండలంలో...
బొంరాస్‌పేట్,ఆగస్టు3,ప్రభాతవార్త ః తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల సందర్భంగా రైతులకు రైతు రుణామాఫీని అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసిన సందర్భంగా అయన చిత్రపటంకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, నర్సింలునాయక్, శ్రావణ్‌గౌడ్, రవిగౌడ్, దేశ్యానాయక్, రైతులు పాల్గొన్నారు.

కుల్కచర్ల మండలంలో...
కుల్కచర్ల ఆగష్టు 3,ప్రభాతవార్త; రైతులకు లక్ష రూపాయల రుణమాఫి చేసి సిఎం కేసిఆర్ ఆదుకున్నారని మాజి బిఆర్ఎస్ మండల అద్యక్షుడు సారా శ్రీనివాస్, గ్రామ అద్యక్షుడు మాసని పెంటయ్య అన్నారు. గరువారం కుల్కచర్ల మండల పరిదిలోని మజాహిద్‌పూర్ గ్రామంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి శ్యాంరావు, మత్స్య సమకార సంఘం అద్యక్షుడు పోమాల అనంతయ్య, ఆలయ చైర్మన్ సందని రామకృష్ణ, వార్డు మెంబర్లు చిట్యాల వెంకటయ్య, సీనియర్ నాయకుడు డాక్టర్ కృష్ణ, ఆర్. వెంకటేష్, కిన్నెర రాములు, ఎదిరె నర్సిములు, దప్పు శ్రీనివాస్, గుండా రాజు, కృష్ణ, శ్రీనివాస్, అరవింద్, రవి, రైతులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణంలో..
కొడంగల్,ఆగష్టు 3ప్రభాతవార్త : రైతు రుణమాఫీకి సంబందించి ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రైతు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడాన్ని హర్షిస్తు గురువారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి మాట్లాడుతు సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు మాట్లాడుతు.. గతంలో ఏ సీఎం కూడ రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, అలాంటిది ప్రస్తుత సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళిధర్‌రెడ్డి, నాగారం మాజీ సర్పంచ్ నారాయణ, బాకారం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

దోమలో పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

దోమలో మండలంలో..
దోమ.ఆగష్టు 3 ప్రభాతవార్త : తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు చేస్తున్న సేవలను అందరు గుర్తించుకొని మళ్ళి అదికారంలోకి వచ్చె విదంగా ప్రజలందరు సహకరించాలని దోమ మండల సర్పంచుల సంఘం అద్యక్షులు రాజిరెడ్డి, మండల రైతు సమన్వయ అద్యక్షులు లక్ష్మయ్య అన్నారు. గురువారం నాడు దోమ మండల కేంద్రములోని బస్టాండ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌యంపిపి మల్లేశం, మాజియంపిపి రాజగోపాలాచారి, మండలపార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్, పాల సంఘం అద్యక్షులు బీమయ్య, మాజి అద్యక్షులు శ్రీనివాస్, బిచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మైను, మన్యానాయక్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన జడ్పివైస్ చైర్మన్

-నాణ్యతతో నిర్మించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారికి సూచన

నందిగామలో రహదారి విస్తరణ పనులపై అధికారితో సమీక్షిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ తదితరులు

నందిగామ ఆగస్టు3,ప్రభాతవార్త : నందిగామలో మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ రహదారి వరకు నిర్మిస్తున్న బిటి డబుల్ రోడ్డును నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి హేమంత్‌కు సూచించారు. గురువారం గ్రామంలో ప్రధాన రహదారి విస్తరణ పనులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. హైటెక్ హాంగులతో ,ఆతాధునిక సౌకర్యాలతో నిర్మించతలపెట్టిన ఈ యజ్ఞానికి గ్రామస్థులు తోడ్పాలునందించాలని కోరారు. నందిగామ అభివృద్ధికి రాజీలేని పోరాటం చేయడానికి వెనకడుగు వేయబోమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దార సురేష్, తుప్పుడు నర్సింలు, కృష్ణ, జీ.రవి, ప్రశాంత్ రెడ్డి, సీనియర్ కాంట్రాక్టర్ భిక్షపతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

డీటీ నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న క్రైస్తవులు

ఆమనగల్లు, ఆగస్టు03, ప్రభాతవార్త: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆవర్గానికి చెందిన ప్రజలు ఆమనగల్లు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణంలోని పురవీధుల గుండా మౌనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించి రెవెన్యూ అధికారి డీ.టీ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నిరసన ర్యాలీకి వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు పెద్దఎత్తున హాజరైనారు. జాతీయ రహదారితోపాటు పట్టణంలోని ప్రముఖ అంతర్గత రోడ్లపై నిరసన ర్యాలీ చేపట్టారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ వర్గంపై దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులను అపాలని, అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ అసోషియేషన్ నాయకులు అధ్యక్షుడు సత్యానంద్, శ్రీశైలం, సపియాబేగం, కిషోర్‌కుమార్, ఇర్మాయాజాన్, రాజ్, సిడి, సిరి ప్రసాద్, జాన్సన్, ప్రేమ్‌రాజ్, అమ్మన్, ప్రకాష్, సైదులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ధర్మగిరి

శంషాబాద్ ఆగస్టు3,ప్రభాతవార్త :
శంషాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మగిరి సాయిబాబా ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండి బాబా దర్శనం కోసం పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత ఆలయ ధర్మకర్త శివసాయి దత్తు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్ మామిడిపల్లి సీఆర్పీఎఫ్ క్వార్టర్స్ జలపల్లి ,కాటేదాన్ దూర్గనగర్ ,సాతంరాయి తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అన్నదాన కార్యక్రమంలో భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. బాబా ఆలయాన్ని సందర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి బాబా దర్శనం చేసుకున్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు పంచభక్ష పరమాన్నాలతో భోజన వసతి కల్పించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

రెవెన్యూ రికార్డులో పేరు నమోదు చేయాలి

తమకు న్యాయం చేయాలని కోరుతూ శంకర్‌పల్లి డిప్యూటీ తహశీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందించిన కొండకల్, బల్వాపూర్, మోకిల తండా రైతులు

శంకర్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:
గత ఏడు దశాబ్దాలుగా పొలం సాగు చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు న్యాయం చేయాలని కొండకల్, బల్వాపూర్, మోకిల తండా రైతులు గురువారం శంకర్‌పల్లి డిప్యూటీ తహశీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. కొండకల్ రెవెన్యూ పరిధిలోని 555 సర్వే నెంబర్‌లో సుమారు 91 మంది రైతులు 70 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. వారికి వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నారని అన్నారు. గత గత పది సంవత్సరాల నుంచి రెవె